న్యాయం అందరికీ సమానం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

న్యాయం అందరికీ సమానమేనని శ్రీకాళహస్తి అదనపు జిల్లా జడ్జి ఎం. శ్రీనివాసులు నాయక్ తెలిపారు. స్థానిక సబ్ జైలు ఆవరణలో న్యాయ సేవా దినోత్సవాన్ని నిర్వహించారు. అక్కడ ఉన్న రిమాండ్ ఖైదీలకు న్యాయమూర్తి శ్రీనివాసులు నాయక్ చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. లాయర్లను పెట్టుకోలేని పేద రిమాండ్ ఖైదీలకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ద్వారా ఉచితంగా న్యాయం అందిస్తామని తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న జడ్జి ఎం.శ్రీనివాసులు

నీరు వృధా... బతుకు వృథ..!

●ఊసేలేని 'ఆర్లపెంట వంక' ప్రాజెక్టు ●వృథా అవుతున్న తలకోన వర్షపునీరు ●ఉస్తికాయలపెంట రైతుల ఆవేదన

ప్రజాశక్తి - యర్రావారిపాలెం

తలకోన.. జిల్లాలోనే ఆహ్లాదకరమైన చల్లని ప్రాంతం.. ఎంతటి ఎండాకాలమైనా ఇక్కడి జలపాతం ప్రవహిస్తూనే ఉంటుంది. అదే వర్షాకాలమైతే చెప్పాల్సిన పనిలేదు. తలకోన అందం చూడతరం కాదు.. అయితే తలకోన దిగువ భాగంలోని ఉస్తికాయలపెంట గ్రామ పంచాయతీలో మాత్రం కరువు విలయతాండవం చేస్తుంది. ప్రకృతి కరుణించి వర్షం కురిసినా నీటిని నిల్వ ఉంచుకోలేక దశాబ్దాలుగా పంటల సాగుకు, తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉన్నారు. మెట్ట ప్రాంతం కావడం, చెరువులు, వంకలు, వాగులు పూడిపోవడంతో వర్షపు నీరు నిలిచే పరిస్థితి లేదు. చిన్నసన్న కారు రైతులు లక్షలు పెట్టి బోర్లు, విద్యుత్ కనెక్షన్లు తీసుకోడానికి ఆర్థిక స్థోమత లేక విలవిలలాడుతున్నారు. దీనికంతటికీ పరిష్కారంగా గ్రామ సమీపంలో ఆర్లపెంట వంకకు అనుసంధానం చేస్తూ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తే తమ ప్రాంతాన్ని కరువు నుంచి విముక్తి చేయవచ్చని ప్రజలు ప్రాధేయపడుతున్నారు.

తలకోన వర్షపునీరు వృథా

వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో కురిసే వానంతా తలకోన నుంచి వంకలు, వాగులు ద్వారా ప్రవహిస్తూ దిగువకు వృథాగా పోతోంది. ఈ నీటిని నిల్వ ఉంచుకోడానికి ఆర్లపెంట వంకను ప్రాజెక్టుగా నిర్మించితే 28 చెరువులకు నీరు చేరుతుంది. ఫలితంగా 800 ఎకరాలు ఆయకట్టుతో పాటు బోర్లపై ఆధారపడుతున్న 2వేల ఎకరాలకు పంటలు పండించుకోడానికి అవకాశం ఉంది. ఉస్తికాయలపెంట ప్రాంతంలో 28 గ్రామాలలో 704 కుటుంబాలు ఉన్నాయి. 3వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. 677 కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాయి. వీరికి సాగునీరు లేక కొంతమంది కూలీలుగానూ, మరికొంతమంది పట్టణాలకు పనుల కోసం వలస వెళుతున్నారు. గ్రామ ప్రాంతంలో వర్షపునీటిని నిల్వ ఉంచుకోడానికి సరైన ప్రాజెక్టులు, చెరువుల పూడికతీత పనులు చేస్తే నీరు నిల్వ ఉండే అవకాశం ఉంది. తలకోన నీరు వృథా కాకుండా ఉండాలంటే చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్లపెంట వంక ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో పలుమార్లు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ప్రజాప్రతినిధులు గానీ, సంబంధిత అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకోలేదని వారు వాపోతున్నారు.

బీడును తలపిస్తున్న తలకోన పరిసర భూములు

అఖండ శివనామ స్మరణకు అవకాశమివ్వండి: విజయ శంకర స్వామి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

టీటీడీ తరహాలో ముక్కంటి చెంత అఖండ శివనామ స్మరణ పారాయణం చేసేందుకు స్థానిక జానపద, భజన బందాలకు అవకాశం కల్పించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర స్వామి డిమాండ్ చేశారు. జానపద వత్తి కళాకారుల సంఘం, అన్నమయ్య కళాక్షేత్రం(తిరుపతి) ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ శివ సదన్ లో జానపద గురువులు, భజన బంద నాయకుల జిల్లాస్థాయి ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ శంకర స్వామి మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, సనాతన సమ ధర్మాన్ని స్థానికంగా ఉన్న జానపద, భజన బంద కళాకారులు క్షేత్రస్థాయిలో చాటి చెబుతున్నారని తెలిపారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో 2 వేలకు పైగా జానపద, భజన బందాలున్నాయనీ, అయితే టీటీడీ తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి కళాకారులకు తగిన ప్రాధాన్యత, గుర్తింపు దక్కడం లేదని వాపోయారు. పల్లెల్లో ప్రాచీన కళలు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముక్కంటి చెంత శివ పారాయణం చేసే జానపద, భజన బందాల కోసం టీటీడీ మహతి లాగా, శాశ్వత ధూర్జటి కళాక్షేత్రాన్ని నిర్మించాలని కోరారు. జానపద వత్తి కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి గెడి వేణు, సంక్రాంతి వెంకటయ్య, శ్రీనివాస్, భజన గురువులు మునస్వామి, జగదీశ్వరయ్య, సుధాకర్ స్వామి, సుబ్రమణ్యం, సురేష్, జై భారత్ ఆర్గనైజేషన్ నాయకులు మహేష్, లక్ష్మణ్, రజిని, కుమార్, రాజా తదితరులు పాల్గొన్నారు.

లింగ సమానత్వ సాధనలో పురుషులూ భాగస్వాములే..!

ప్రజాశక్తి - క్యాంపస్

లింగ అసమానత కేవలం మహిళల సమస్య మాత్రమే కాదని, ఇది ఒక సామాజిక సమస్య కనుక స్త్రీ పురుషులిరువురూ దీని ప్రతికూల ప్రభావాలను గుర్తించి, బాధ్యతాయుతంగా భాగస్వామ్యం వహించి సమ సమాజ నిర్మాణానికి పూనుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళ అధ్యయన కేంద్రం, విభాగం, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 3, సెంటర్ ఫర్ విమెన్ సేఫ్టీ సంయుక్తంగా శ్రీ కాళహస్తి డిగ్రీ కళాశాలలో 'రోల్ అఫ్ బాయ్స్ ఇన్ జెండర్ ఈక్వాలిటీ' వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విభాగ ఇంచార్జ్ హెడ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ పి. నీరజ మాట్లాడుతూ టాక్సిక్ మస్కులినిటీ మగవారికి ఎంతో హానికరమని, స్త్రీల సామర్థ్యాన్ని, వారు ఎదుర్కొనే అసమానతలను గుర్తించి, మహిళ సాధికారత సాధనలో పురుషులు చురుకైన భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ తులసి, అధ్యాపకులు, మహిళ అధ్యయన కేంద్ర సిబ్బంది ప్రీతి, డా.సుచరిత పురుష విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి డిగ్రీ కళాశాలలో...

పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారవ్వాలి: పులివర్తి నాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

చంద్రగిరి నియోజకవర్గంలో ప్రస్తుతం వచ్చిన ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉందని, పారదర్శకమైన ఓటర్ల జాబితాను బిఎల్వోలు తయారు చేయాలని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కోరారు. గురువారం మంగళం పరిధిలోని టిడిపి తిరుమల నగర్ గ్రామ కమిటీ కార్యాలయాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఒక్క మంగళం ప్రాంతంలోనే మాత్రమే దాదాపు 3500 ఓట్లు చనిపోయిన వారు, అడ్రస్సుల్లో లేనివారు, గుర్తుతేలని ఓటర్లుగా ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఉండడాన్ని అధికారుల దష్టికి తీసుకెళ్లామన్నారు. చనిపోయిన వారి మరణ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చినా బిఎల్వోలు ఓటర్ల జాబితా నుండి తొలగించ లేదన్నారు. ఒకరిద్దరు బిఎల్వోలు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారన్నారు. అధికారులు నిస్వార్థంగా ఓటర్ల జాబితాను పరిశీలించి పారదర్శకమైన వివరాలను నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి చెన్నరాయప్ప, సీనియర్ టిడిపి నాయకులు అజీజ్ బాషా, మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆస్టర్ నారాయణాద్రిలో ఫెర్టిలిటీ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఆస్టర్ నారాయణద్రి ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన 9 ఫెర్టిలిటీ కేంద్రాన్ని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. స్థానిక రేణిగుంట రోడ్డు లోని ఆ ఆసుపత్రి మొదటి ఫ్లోర్లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న, డాక్టర్ సుందర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి ప్రముఖ నగరంలో వైద్య రంగంలోని అన్ని విభాగాలను ఒకే చోట ఉంచి ఆస్టర్ నారాయణద్రి ఆసుపత్రి మల్టీస్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తుందన్నారు. సంతాన లేమితో బాధపడుతున్న దంపతుల కలలను తీర్చేందుకు, అత్యాధునిక వైద్య పరికరాలతో, విశేషానుభవం గల వైద్యులతో 9 పెర్టిలిటీ సెంటర్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సంతానం లేమి సమస్య అన్నది స్త్రీ పురుషులు ఇద్దరిలో సమానంగా ఉంటుందన్నారు. దీనిపై అపోహలు పడకుండా, దంపతులు అవగాహన కలిగి వైద్యుల సూచన మేరకు చికిత్స తీసుకుంటే తప్పనిసరిగా ఫలితం ఉంటుందన్నారు. ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి కల్పిస్తున్న ఈ సేవలను సంతానలేమితో బాధపడుతున్న దంపతులు సద్వినియోగం చేసుకొని, జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ పార్థసారథి, సి ఓ ఓ శ్రీధర్ పాల్గొన్నారు.

ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభిస్తున్న కరుణాకర్‌రెడ్డి

టిటిడి ఈవోకు ముందస్తు శుభాకాంక్షలు

టీటీడీ ఈవోకు దీపావళి శుభాకాంక్షలు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలలోని ఎస్వీ హైస్కూల్ విద్యార్థులు గురువారం సాయంత్రం తిరుమలలోని బంగళాలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన పెయింటింగ్స్‌ను, మట్టి బొమ్మలను ఈవోకు బహుమతిగా అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈవోతో మాట్లాడుతూ పాఠశాలను సింఘానియా గ్రూపు దత్తత తీసుకుని విద్యపరంగా, మౌలిక సౌకర్యాలపరంగా చక్కగా అభివద్ధి చేసిందని అన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకున్నందుకు ఈవోకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్రబాబు, కో-ఆర్డినేటర్ శ్యాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్విమ్స్‌కు 5 వీల్‌చెయిర్స్ విరాళం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్ కి ఎస్.బి.ఐ. బ్రాంచ్ తిరుపతి వారు రూ. 32,000 విలువ చేసే 5 వీల్ ఛైర్స్ విరాళంగా అందజేశారు. స్విమ్స్ డైరెక్టర్ ఛాంబర్ లో గురువారం జరిగిన కార్యక్రమంలో వీల్ చైర్లు బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఐ. డిప్యూటీ జనరల్ మేనేజర్ (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, తిరుపతి) ఆర్.వరదరాజన్ స్విమ్స్ వారు పేద ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలకుగానూ విరాళంగా అందజేశామన్నారు. స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్వికుమార్ బ్యాంక్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈవిఎంల మాక్ పోల్ ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి- రేణిగుంట

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మాక్ పోలింగ్ ప్రక్రియ పారదర్శక ఓటింగ్ ప్రక్రియ కొరకే అని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వెంకట రమణ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం రేణిగుంట విమానాశ్రయ సమీపంలో గల సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ నందు భద్రపరచబడిన ఈవిఎం గోడౌన్ లో ఈవిఎం ల మాక్ పోల్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ఎల్సి ప్రక్రియ నిన్నటితో ముగిసిందని అన్నారు. నేడు మాక్ పోల్ ప్రక్రియ లో ఒక శాతం ఈవిఎం ల పనితీరు పరిశీలన ఉంటుందని, ఇందులో పోల్ చేసిన ఓట్లు సరిగా నమోదు అవుతున్నాయా లేదా అని తదితర వివరాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఈవిఎం ల నోడల్ అధికారి కోదండ రామిరెడ్డి, టిడిపి ప్రతినిధి మనోహరాచారి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా. వెంకట రమణ, డి.టి లు రూప్ చంద్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అమరరాజా'కు 9 బంగారు అవార్డులు

ప్రజాశక్తి - రేణిగుంట అంతర్జాతీయ స్థాయిలో అమరారాజా సంస్థకు క్వాలిటీ సర్కిల్ విభాగంలో తొమ్మిది బంగారు అవార్డులు దక్కాయి. బీజింగ్ చైనాలో వర్చ్యువల్‌గా జరిగిన 48వ అంతర్జాతీయ స్థాయి క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ పోటీల్లో సంస్థ నుంచి పాల్గొన్న పది టీమ్‌లకు 9 బంగారు, ఒక వెండి అవార్డు లభించాయి. ఈ పోటీలలో అమరరాజా సంస్థతో పాటు 14 దేశాల నుంచి 857 టీమ్‌లు పాల్గొన్నాయని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హర్షవర్ధన్ గౌరినేని, చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ సి.నరసింహులునాయుడు తెలిపారు.

జగనన్నను మళ్లీ సిఎం చేద్దాం : భూమన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'చంద్రబాబు హయాంలో తిరుపతి నియోజకవర్గానికి రూ.50 కోట్లు కూడా ఖర్చు చేయలేదని, అదే జగన్ హయాంలో రూ.1700 కోట్లు వెచ్చించారని, తిరిగి జగన్మోహన్‌రెడ్డిని సిఎం చేస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది' అని ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. మూడో నంబర్ సచివాలయ పరిధిలోనే నాలుగున్నరేళ్లలో రూ.14.44 కోట్ల రూపాయలను సిఎం కేటాయించారన్నారు. పేదలకు ఇచ్చిన ఇళ్ల విలువ కాకుండానే జగనన్న ఇంత వ్యయం చేశారన్నారు. తిరుపతిలో 26 వేల మందికి జగనన్న ఇళ్లు మంజూరు చేశారన్నారు. మూడో సచివాలయం వద్ద గురువారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే మళ్లీ ఎందుకు రావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. రైల్వేకాలనీ, రాయల్‌నగర్‌లలో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయాలను గురువారం ఎంఎల్ఎ ప్రారంభించారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొన్నారు. రైల్వే కాలనీలో 34, 35 డివిజన్లకు సంబంధించి 64.75 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని, అదేవిధంగా 18వ డివిజన్ రాయల్‌నగర్‌లో రూ.58.55 లక్షలతో నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రావణిమునిరామిరెడ్డి, ఆర్.సి.మునికష్ణ, సులోచనాశేఖర్ రెడ్డి, వరికుంట్ల నారాయణ, మోహన్ యాదవ్, మునిసిపల్ ఇంజనీర్లు వెంకట్రామిరెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వెంకటగిరి /రూరల్‌లో : తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని చెలికంపాడు గ్రామ సచివాలయంలో 'జగనే సీఎంగా ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని గురువారం వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ రాంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కాల్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం చెలికంపాడు ప్రాథమిక పాఠశాలలో మండల కన్వీనర్ అధ్యక్షతన సచివాలయ పరిధిలోని వాలంటీర్ల, సచివాలయ సిబ్బందితో సమావేశం జరిగింది. ప్రభుత్వం అందజేసిన జోలి సంచి టోపీ, ఒక పుస్తకన్నీ వాలంటీర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ జి రాజారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు జికేపల్లి నాగయ్య పాల్గొన్నారు. వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని బంగారుపేట ఒకటో సచివాలయంలో కన్వీనర్ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ నక్క భానుప్రియ 'సిఎం జగన్ డాష్ బోర్డు'ను ఆవిష్కరించారు. వైసిపి పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు, వైస్ చైర్మన్ చేతరాసి బాలయ్య, ఒకటో వార్డు కౌన్సిలర్ సుబ్బారావు, వైసిపి సీనియర్ నాయకులు చిట్టేటి హరికష్ణ పాల్గొన్నారు.

పిచ్చాటూరులో... సిఎం జగన్ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారు కాబట్టే ఆంధ్ర రాష్ట్రానికి మళ్లీ సిఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావాలని ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం అన్నారు. పిచ్చాటూరు మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలోని సచివాలయంలో గురువారం 'వై ఏపీ నీడ్ జగన్' కార్యక్రమాన్ని సీనియర్ నేత భాస్కర్‌నాయుడు, మండలాధ్యక్షులు వెంకట చలపతిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

వైభవంగా లక్షకుంకుమార్చన

తిరుచానూరు : తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఉదయం లక్ష కుంకుమార్చన సేవ వైభవంగా జరిగింది. హిందూ సనాతన ధర్మంలో కుంకుమకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. ఆలయంలోని శ్రీకష్ణ ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారిని ఆశీనులను చేసి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్చకులు శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీ సహస్రనామాలను వల్లిస్తూ అమ్మవారిని కుంకుమతో అర్చన చేశారు.

నేడు ధ్వజారోహణం

ఆలయంలో నవంబరు 10న శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు ధ్వజస్థంభ తిరుమంజనం, అలంకారం, ఉదయం 9.10 నుండి 9.30 గంటల మధ్య ధనుర్ లగ్నంలో ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో రమేష్, పాంచరాత్ర ఆగమసలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, మణికంఠ స్వామి పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలి: సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలని తిరుపతి–కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి సూచించారు. గురువారం కళాశాల సీఎస్ఏ విభాగం అసోసియేషన్ ఆఫ్ ఇంటలెక్చువల్ మైండ్ ఆధ్వర్యంలో టెక్నో బ్లైట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటుగా సాంకేతిక నిపుణతను విద్యార్థులు అందిపుచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిఎస్ఏ విభాగాధిపతి డాక్టర్ ఆర్.స్వాతి మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం అందుబాటులో ఉంచిన సదుపాయాలను విద్యార్థులు సమగ్రంగా వినియోగించుకుంటూ ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందించారు.



విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ ప్రభుత్వ మైనారిటీ బాలికల హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, కప్పులను గురువారం నవభారత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గురువారం ఫ్రెషర్స్ డేని ఎం.ఆర్.పల్లి హాస్టల్, తిరుపతిలో నిర్వహించారు.ఎండి రహమతుల్లా షరీఫ్ ప్రధాన కార్యదర్శి నవ భారత్ సేవా సమాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత రాజ్యాంగంలోని మైనారిటీల ప్రాథమిక హక్కులు, విధులపై సంక్షిప్తఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సిహెచ్ అనిల కుమారి పాల్గొన్నారు.

తలసాని గెలవాలని యువసేన పూజలు

తిరుపతి సిటీ : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ దాఖలు చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ తలసాని యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఏ.యువరాజు ఆధ్వర్యంలో గురువారం అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు నిర్వహించి 1001 కొబ్బరికాయలు సమర్పించారు. త్వరలో జరగనున్న తెలంగాణ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో మంత్రి తలసాని విజయం సాధిస్తే తిరుమల వెంకన్న పాదాల చెంత అలిపిరి స్వామి వారి పాదాల వద్ద విశేష పూజలు నిర్వహించి పదివేల కొబ్బరికాయలు సమర్పిస్తామని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలసాని యువసేన నాయకులు మునస్వామి, ప్రిన్స్ బాబు, బంద రాజేష్ పాల్గొన్నారు.

'రక్షణ' భటులు 'కరువు'

4 లక్షల మంది జనాభాకు 450మందే
సగం మంది ప్రొటోకాల్ డ్యూటీలోనే..
పోస్టుల భర్తీకి నోచని పోలీసు శాఖ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

రక్షకభటులు. 24x7 వీరు విధుల్లో ఉండాల్సిందే.. ఆకలి, నిద్ర టైం టు టైం ఉండదు.. ప్రోటోకాల్ డ్యూటీ అంటే ఇక చెప్పాల్సిన పనిలేదు.. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి వెళ్లే వరకూ వెనకంటే ఉండాలి. ఇక ప్రస్తుతం జగన్ ప్రభుత్వంలో అయితే నిర్బంధాలు సరేసరి.. ప్రతిపక్ష నేతలు ఆందోళనలకు పిలుపునిచ్చిన వెంటనే పోలీసులు వెళ్లి వారి ఇళ్ల ముందు వాలిపోవాల్సిందే. ఆ పిలుపు పూర్తయ్యేంత వరకూ ఆ నాయకుడు గృహ నిర్బంధంలో ఉండేలా చూసుకోవాల్సిందే. ఆందోళనలు సక్సెస్ కాకుండా చూడాల్సిందే.

సమాజానికి రక్షణ, ప్రజలకు భద్రత, చట్టాన్ని కాపాడడం, నేరాలను రూపుమాపడం వీరి ప్రధాన విధి. ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా ముందుండే వ్యక్తులు వీరు. మహిళలు, పిల్లలు, వృద్ధులు, ఉద్యోగులు, కర్షకులు, కార్మికులు అందరికి మేమున్నామనే భరోసా ఇచ్చే బాధ్యులు. కానీ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతి నగరంలో వీరి జాడ అంతంత మాత్రమే. మూడున్నర లక్షల మంది నగర వాసులకు కేవలం 450 మంది పోలీసులే దిక్కు. వీరిలోనూ సగానికిపైగా ప్రొటోకాల్ విధులకే పరిమితం అవుతుండడంతో అటు నేరాలను, ఇటు ట్రాఫిక్‌ను నియంత్రించడం పోలీసులకు కష్టతరంగా మారుతుంది. పైగా ఖాళీ పోస్టులు, అదనపు పోస్టులు భర్తీకి ఉన్నతాధికారులు పెద్దగా స్పందించకపోవడం గమనార్హం.

తిరుపతి పుణ్యక్షేత్రం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక కేంద్రం. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ప్రపంచ వ్యాప్తంగా నిత్యం వేలాది మంది యాత్రికులు నగరానికి వస్తుంటారు. ఒకప్పుడు కుగ్రామంగా ఉన్న తిరుపతి ఇప్పుడు నగర పాలక సంస్థగా విస్తరించింది. ఇటు రేణిగుంట, తిరుచానూరు, అటు చంద్రగిరి వరకు నగర పరిధి పెరిగింది. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో మూడున్నర లక్షల మంది జనాభా నివశిస్తున్నారు. వీరికి తోడు ప్రతి రోజూ లక్ష మంది యాత్రికులు బయట ప్రాంతాల నుంచి ఇక్కడకు వస్తుంటారు. అదనంగా తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాలు, పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల నుంచి, సమీప జిల్లాల నుంచి వైద్యసేవల కోసం, విద్య, కోసం, వ్యాపారం కోసం, వివిధ కార్యాలయాల్లో విధులు నిర్వహించేందుకు, జిల్లా అధికార యంత్రాగాన్ని కలిసేందుకు సుమారు 50వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. అంటే ప్రతి రోజూ ఎంతలేదన్నా 5 లక్షల మందికిపైగా జనాభా తిరుపతిలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత మంది జనాభాకు రక్షణ కల్పించడం, ఇంత పెద్ద నగరంలో ప్రతి మూల మూలన భద్రతను ఏర్పాటు చేసి నేరాలను నియంత్రించడం, నిత్యం వచ్చే లక్షలాది వాహనాలను అదుపు చేసి, ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించడం కత్తిమీద సాములాంటిది. ఇంత పెద్ద నగరంలో నేరనియంత్రణకు, ట్రాఫిక్ క్రమబదీకరణకు కేవలం 450 మంది లోపే పోలీసు సిబ్బంది (అధికారులతో కలిపి) ఉండడం గమనార్హం. అందులోనే తిరుపతి, తిరుమలకు వచ్చే ప్రముఖులకు ప్రొటోకాల్ విధుల నిమిత్తం సగానికిపైగా సిబ్బందిని కేటాయించడంతో 150 నుంచి 200 మంది సిబ్బంది వరకు నగరం మొత్తం విధులు నిర్వహించాల్సిన పరిస్థితి. తిరుపతిలో ఈస్టు పోలీసు స్టేషన్, అలిపిరి, వెస్టు పోలీసు స్టేషన్, ఎస్వియు క్యాంపస్, తిరుపతి రూరల్ (ఎంఆర్‌పల్లి) పోలీసు స్టేషన్‌తో పాటు ట్రాఫిక్, క్రైమ్ పోలీసు స్టేషన్‌లు ఉన్నాయి. తిరుపతి నగరంలో 50 డివిజన్లలో 3 లక్షలకు పైగా జనాభా నివశిస్తున్నారు. నగరంలో 7 విశ్వవిద్యాలయాలు, జిల్లాకలెక్టరేట్, ఎస్‌పి కార్యాలయం, వందలాది డిగ్రీ, పిజి, ఇంటర్ కళాశాలలకు వేలాది ప్రయివేట్, ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్నాయి. పదుల సంఖ్యలో ప్రముఖ ఆలయాలు, వీటన్నిటికి అరాకొర సిబ్బంది దిక్కు. వీరిలోనూ కొంత మంది సిబ్బంది వివిధ కేసుల దర్యాప్తు నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. అరాకొర సిబ్బందితో పెరుగుతున్న వాహనాల తాకిడిని తట్టుకుని ట్రాఫిక్‌ను నియంత్రించడం ఒక సవాలే. అదనపు సిబ్బంది నియామకానికి ఉన్నతాధికారులు దృష్టిపెట్టకపోవడంతో పోలీసు సిబ్బందికి అదనపు విధులు, పనిఒత్తిడి తప్పడం లేదు. ఇక నైనా జిల్లా అధికారులు స్పందించి పోలీసు సిబ్బందిని పెంచి, అదనపు పోస్టులను భర్తీ చేసి, నగర వాసులకు రక్షణ పెంచాలని నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు.

ప్రొఫెసర్ రాజీనామా సంతోషదాయకం

ప్రజాశక్తి-కోట: బీఎస్పీ తెలంగాణ చీఫ్ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సోదరుడు డాక్టర్ రేపల్లె ప్రసన్నకుమార్ ప్రొపెసర్ ఉద్యోగానికి రాజీనామా చేయడం సంతోషంగా ఉందని బీఎస్పీ గూడూరు నియోజకవర్గం ట్రెజరర్ పోలయ్య అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ప్రసన్నకుమార్ అలంపూర్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తారన్నారు. డాక్టర్ ప్రసన్నకుమార్ స్వచ్ఛందంగా రాజీనామా చేయడంతో సంచలనం రేగిందన్నారు.

ఘనంగా నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి జన్మదినం

ప్రజాశక్తి-కోట: ఉమ్మడి నెల్లూరు జిల్లా మాజీ సెంట్రల్ బ్యాంకు వైస్ చైర్మన్, కోటమ్మతల్లి ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అభిమానులు ఆయన జన్మదిన వేడుకలు తెలిపి కేక్ కట్ చేశారు.

యువతరం సేవలు భేష్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: యువతరం సేవా సమితి సేవలు భేషుగ్గా ఉన్నాయని రత్నం స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ కృష్ణ కిషోర్ అన్నారు. గురువారం తమ వంతు సాయంగా రూ.50వేలు విలువైన నిత్యావసరాలను నిరాశ్రయులకు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సతీమణి వాసంతి, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, మేనేజర్ ఆచారి, యువతరం సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ వేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివార్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాల్లో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఆ తరువాత ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం జరిగింది. విశేషంగా అభిషేకాలు జరిగాయి.

రైల్వే స్టేషన్ అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి- గూడూరురూరల్: గూడూరు రైల్వేస్టేషన్ అభివృద్ధికి సహకరించాలని డిఆర్‌యుసిసి సభ్యులు మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు. విజయవాడ డి.అర్.ఎంకు వినతి పత్రం అందచేశారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: ప్రజలందరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని గూడూరు 7వ అదనపు జిల్లా జెడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం అన్నారు. గురువారం కోర్టు హాలులో లీగల్ సర్వీస్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్జి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 9న లీగల్ సర్వీస్ డే నిర్వహంచడం జరుగుతుందన్నారు. దీని ప్రధాన ఉద్దేశం ప్రజలందరికీ చట్టాలపై అవగాహన కల్పించడమేనన్నారు. ప్రతి పౌరుడు చట్టాలను అనుసరిస్తూ మసలుకోవాలని సూచించారు.

గర్భినులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-గూడూరురూరల్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎల్ఐసి రవికుమార్ గర్భినులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ షరీనా, డాక్టర్ రాజా, జే.వి.వి. అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచునారాయణ, రామమోహన్, పురుషోత్తమ రావు తదితరులు పాల్గొన్నారు.

స్టాంపు ఫీజులు పెంచడం అన్యాయం

- గూడూరు బార్ అసోసియేషన్

ప్రజాశక్తి-గూడూరు రూరల్: పిటిషన్ స్టాంపు ధర రూ.20లు పెంచడం అసంబద్ధమని గూడూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వసంతకుమార్‌లు అన్నారు. గూడూరు కోర్ట్ ప్రాంగణంలో గురువారం న్యాయవాధుల సంఘం ఆధ్వర్యంలో రీలే దీక్షలు చేపట్టారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్, రాష్ట్ర ప్రభుత్వం ఏక పక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ గత నెల రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు పలు విధాలుగా నిరసనలు చేస్తున్నా బార్ కౌన్సిల్ పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. వారి ఒంటెద్దు పోకడలను తెలియజేస్తుందన్నారు. రూ.20 స్టాంప్ జీఓతో పాటు వకాలత్‌పై వేసే వెల్ఫేర్ స్టాంప్ ఫీజు రూ.100 నుంచి రూ.250కు పెంచిన రేటును వెంటనే తొలిగించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జీఓలను వెంటనే రద్దుచేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యదర్శి పెంచలయ్య, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఘనంగా చెవిరెడ్డి జన్మదినం

ప్రజాశక్తి-క్యాంపస్: చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రేమ్‌కుమార్, ముని, నరేష్, గౌతమ్, చందు, పవన్, కలందర్, అజిత్, గణేష్, ప్రొఫెసర్ భాస్కర్‌రెడ్డి, మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా కోవి మేనక

ప్రజాశక్తి-పాకాల: యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులుగా కోవి మేనక, ప్రధాన కార్యదర్శిగా గుడిపల్లి శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎన్విఎన్ పాఠశాలలో యుటిఎఫ్ ఎన్నికలు గురువారం ఎన్నికల అధికారి ప్రతిపాటి రమేష్ నాయుడు వ్యవహరించారు. గౌరవ అధ్యక్షులుగా ఎం.మోహన్ అసోసియేట్ అధ్యక్షులుగా కె.సుబ్రహ్మణ్యంశెట్టి , రెడ్డమ్మ, మండల కోశాధికారిగా రమేష్, కార్యదర్శులుగా సుధాకర్, రెడ్డమ్మ, కుసుమ, సురేష్, రాజేష్, వరలక్ష్మి, సుభాష్‌చంద్రబోస్, జిల్లా కౌన్సిలర్లుగా మధుమోహన్‌రెడ్డి, చెంగల్ రాయులు, శివప్రసాద్, బాబునాయుడు, మురళీధర్, అకాడమిక్ సెల్ కన్వీనర్‌గా శోభారాణి, సభ్యులుగా మీనా, ఆడిట్ కన్వీనర్‌గా సునీకర్ ఎన్నికయ్యారు.

బిజెపి రాజకీయ కక్షసాధింపు చర్యలను ఖండిస్తున్నాం

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నారాయణ

ప్రజాశక్తి-గూడూరుటౌన్: అధికారంలో ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తీవ్రంగా ఖండించారు. గురువారం గూడూరులోని ఓ హోటల్లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణలో బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా సిపిఐ, సిపిఎం పార్టీలు కాంగ్రెస్ పార్టీతో కలసి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కొత్తగూడెం సిపిఐ అభ్యర్థిగా పూనమనేని సాంబశివరావుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొంగులేటి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. దీంతో తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసరావు ఇంటిపై సిబిఐ, ఈడీలతో దాడులు చేయించి ఇళ్లు, వాహనాలు సీజ్ చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. అలాగే ఆంధ్రాలో మోదీ, అమిత్‌షాల సహకారం లేనిదే నాలుగు దఫాలుగా సిఎంగా పనిచేసిన చంద్రబాబును జైలుకు పంపించలేరన్నారు. రూ.70వేల కోట్ల అక్రమ ఆస్తుల ఆరోపణలు ఎదుర్కొంటూ 13 కేసులుండి రాష్ట్రానికి సిఎంగా కొనసాగుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో సుదీర్ఘకాలం బెయిల్‌పై ఉండే ఏకైక వ్యక్తి జగన్ అన్నారు. రాజకీయాలలో విమర్శలు, విభేదాలు సర్వ సాధారణమన్నారు. కానీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. దేశంలో బీజేపీని వ్యతిరేకించే పార్టీలపై యధేచ్ఛగా దాడులు కొనసాగుతున్నాయన్నారు. కొన్ని బీజేపీయేతర రాష్ట్రాలలో గవర్నర్లతో, ఈడీ, సీబీఐ, ఇన్వెస్టిగేషన్ శాఖలతో దాడులకు ఉసిగొల్పడం బీజేపీ కుటిల రాజకీయానికి నిదర్శమన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సిసోడియాను లిక్కర్ స్కాంలో జైలుకు పంపించారన్నారు. ప్రస్తుతం అదే కేసులో కేజ్రీవాల్ అరెస్టుకు ప్రయత్నిస్తున్నారన్నారు. నెల్లూరులో ప్రారంభమైన లిక్కర్ స్కాం హైదరాబాద్‌కు చేరిందన్నారు. వైసీపీ నాయకులకే లిక్కర్ తయారీ కంపెనీలున్నాయన్నారు. ఈ స్కాంలో కీలకపాత్ర ఆంధ్రలో వైసీపీ నాయకులు, తెలంగాణలో బీఆర్ఎస్ నాయకులదేనన్నారు. అయితే ఆ రెండు పార్టీలు బీజేపీకి తొత్తులుగా వ్యవహరిస్తుండడంతో లిక్కర్ స్కాం ఢిల్లీకి చేరిందన్నారు. బీజేపీని వ్యతిరేకించే ప్రాంతీయ పార్టీలను తొక్కివేయడమే కేంద్ర పాలకుల లక్ష్యంగా ఉందన్నారు. బీజేపీ నెక్ట్స్ టార్గెట్ వైసీపీయేనన్నారు. ఈ విషయాన్ని జగన్మోహన్ రెడ్డి గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయనే విషయాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారన్నారు. అలాగే దేశంలో బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమి రోజు రోజుకూ పుంజుకుంటోందన్నారు. దీంతో బీజేపీ పాలకుల గుండెల్లో గుబులు పట్టుకుని దేశ వ్యాప్తంగా రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటోందన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాళేశ్వరం కుంభకోణంతో టీఆర్ఎస్ ఓటమి ఖాయమన్నారు. బీఆర్ఎస్ టీఆర్ఎస్‌గా మారిందన్నారు. ఎన్నికల అనంతరం వీఆర్ఎస్ (వాలంటరీ రిటైర్మెంట్ సంస్థ)గా మారుతుందని ఎద్దేవా చేశారు. పాలక పార్టీ అవినీతినైనా సహించవచ్చు కానీ అహంభావం, నిరంకుశ వైఖరిని సమర్థించలేమన్నారు. టీఆర్ఎస్ పాలకుల్లో అహంభావం అహంకారం, నిరంకుశ వైఖరి తారా స్థాయికి చేరాయన్నారు. తెలంగాణలో ఆ పార్టీ పతనం ప్రారంభమైందన్నారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి జీ. రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు మురళి, శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

కోటేశ్వరరావు కుటుంబానికి సిపిఐ నారాయణ పరామర్శ

ప్రజాశక్తి-ఓజిలి: మండలంలోని కురుగొండకు చెందిన శివ కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం ఆయన చిత్రప టానికి సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దాచిన ధనానికి లెక్కలు తెలపాలి

- తిరుపతి మాజీ ఎంపి చింతామోహన్

ప్రజాశక్తి-గూడూరుటౌన్: ముడుపుల ద్వారా తీసుకున్న వేల కోట్ల ధనాన్ని బిజెపి స్టేట్ బ్యాంకులో దాచిందని పది రోజుల్లో లెక్కలు తెలపాలని కాంగ్రెస్‌పార్టీ తిరుపతి మాజీ ఎంపి చింతామోహన్ డిమాండ్ చేశారు. గురువారం గూడూరు పట్టనంలోని స్టేట్ బ్యాంకు వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చింతామోహన్ మాట్లాడుతూ బిజెపి అవినీతి సొమ్ము రూ.14వేల కోట్లు స్టేట్ బ్యాంకులో దాచిందని, వాటికి సంబంధించి సరైన చూపించాలని డిమాండ్ చేశారు. అనంతరం దుగరాజ పట్టనం పోర్టు విషంగా మాట్లాడుతూ పోర్టు అభివృద్ధి జరగాలంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెనువెంటనే నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పంటా శ్రీనివాసులురెడ్డి, నాయకులు పూల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూ ఉపకులపతిని రీకాల్ చేయాలి : విద్యార్థి సంఘాలు

ప్రజాశక్తి-క్యాంపస్:

ఎస్వీయూ ఉపకులపతిని వెంటనే రీకాల్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్ చేశాయి. యూనివర్సిటీలోని అన్నమయ్య భవన్ ఎదుట గురువారం అఖిలపక్ష విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక కన్వీనర్ మురళికృష్ణ మాట్లాడుతూ యూనివర్సిటీ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మూడు రోడ్లు మరువకముందే కంచి మఠానికి వర్సిటీ సర్వేనెంబర్ నందు 588లో 13.53 ఎకరాలు కట్టబెట్టడానికి ఉత్తర్వులు అక్టోబరు 30న గుట్టు చప్పుడు కాకుండా ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. విశ్వవిద్యాలయం స్థలం ఇవ్వడానికి పాలకమండలి, విద్యార్థి సంఘాలు, బోధన, బోధ నేతర సిబ్బంది అభిప్రాయం తెలుసుకోకనే వారు అడిగిందే తడవుగా కట్టబెట్టారని వాపోయారు. వర్సిటీని పీఠాధిపతులకు, విశ్రాంతి గహాలకు, షాపింగ్ కాంప్లెక్స్ కు, కట్టబెట్టనున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన ఎన్.ఎం.ఆర్ ల నియామకాల్లో రిజర్వేషన్లు తుంగలో తొక్కి ఎటువంటి ప్రకటనలు లేకనే ఉద్యోగాలు ఒకే సామాజిక వర్గానికి కేటాయించారని ఇతర వర్గాలకు నోట్లో మట్టి కొట్టారని ఆక్షేపించారు. తన చేతకాని తనంతో ఏ ప్లస్ గ్రేడ్ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాన్ని ఏ గ్రేడ్ కు దిగజార్చారని విద్యార్థులు, పరిశోధకుల పరువు తీశారని ఆరోపించారు. రాజారెడ్డి ఉపకులపతి అయిన తర్వాత ఇతర కులాల ఆచార్యులను వేధించి వారికి బోధన తర్వాత సేద తీరడానికి గది కూడా ఇవ్వకపోవడం అత్యంత శోచనీయమన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఏ విశ్వవిద్యాలయంలో లేని విధంగా 14 డిపార్ట్మెంట్లు విలీనం చేసి ఆయా శాఖల పరిశోధకులు డాక్టరేట్లుచేసిన వారికి నోట్లో మట్టి కొట్టారని విద్యార్థి సంఘాలు నిప్పులు చెరిగాయి. ఈయన విశ్వవిద్యాలయం ఉపకులపతి పదవి చేపట్టిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు అన్ని వివాదాస్పదమని విద్యార్థి సంఘ నాయకులు వ్యాఖ్యానించారు. ఇదే విధంగా ఉంటే ఉపేక్షించమని ఉద్య మాలకు నడుము కట్టి ఉపకులపతి రాజారెడ్డిని రీ కాల్ చేసే వరకు పోరా డుతామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సుధాకర్, గిరి, మించల ప్రదీప్, యుగంధర్, ప్రభు, వివిధ శాఖల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకూడదు

ప్రజాశక్తి-ఏర్పేడు: రైతులకు పగటిపూట విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగడానికే వీలులేదని ఎపిఎస్పిడిసిఎల్ జిఎం గురవయ్య సిబ్బందిని ఆదేశించారు. ఏర్పేడు, రాజులపాలెం, బండారుపల్లి సబ్‌స్టేషన్ లను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూ చనలు చేశారు. అనంతరం ఏర్పేడు సబ్‌స్టేషన్‌లో మొక్కలు నాటారు. పర్య టనలో ఈఈ వాసురెడ్డి, డీఈఈ పరిశుద్ధరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు జగనన్నకు చెపుదాం

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడివో నరసింహులు తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

క్యాంటీన్ టెండర్‌కు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-క్యాంపస్: పద్మావతి మహిళా యూనివర్సిటీలో క్యాంటీన్ నిర్వహణకు టెండర్ దరాఖస్తులు ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ రజిని ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించి పూర్తి వివరాలు పొందాలన్నారు.

మురళి వట్టూరుకు డాక్టరేట్

ప్రజాశక్తి- క్యాంపస్: ఎస్వీయూలో సైన్స్ కళాశాల కెమిస్ట్రీ పరిశోధన విద్యార్థి వట్టూరు మురళికు డాక్టరేట్ ప్రధానం చేస్తున్నట్లు సిఈ మూడే దామ్లానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కెమిస్ట్రీ విభాగంలో "సింథసిస్, స్పెక్ట్రాల్ క్యారెక్టెషేషన్ అండ్ బయో యాక్టివిటీ స్టడీ ఆఫ్ సల్ఫోనామైడ్, కార్బాక్సమైడ్, కార్బమేట్ డెరివేటివ్స్ ఆఫ్ న్యూ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్" అనే అంశంపై పరిశోధనా గ్రంధాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. పలు అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్‌లలో పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వివరించారు. మురళిని పలువురు అభినందించారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని వినతి

ప్రజాశక్తి-వెంకటగిరి:

నిరుద్యోగులకు సిఎం జగన్ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ హామీ నెరవేర్చేలా చూడాలని స్థానిక వైఎస్సార్ విగ్రహానికి యువత ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. వెంకటగిరి వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం యువతీ, యువకులను అదోగతి పాలుచేసిందని విమర్శించారు. కార్యక్రమంలో యువ నాయకులు రవినాయుడు, కృష్ణయాదవ్, మాదాజ్ గంగాధరం, చంద్రమౌళిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ:

హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శి ఎర్రమల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు హేయం

ప్రజాశక్తి-చిట్టమూరు:

వైసిపి ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దాడులు హెయమైన చర్య అని టిడిపి మండల కన్వీనర్ గణపర్తి కిషోర్‌నాయుడు అన్నారు. గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దళితులపై జరుగుతున్న దాడులకు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ కన్వీనర్ కల్లూరి మణి, నాయకులు నాగార్జున, సురేంద్ర, పెంచలయ్య, చిన్నారావు, వెంకటరమణయ్య, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంత స్థలంలో టపాకాయల దుకాణాలు ఏర్పాటు

- అగ్నిమాపక అధికారి రాజయ్య

ప్రజాశక్తి-సత్యవేడు: స్థానిక వారపు సంత స్థలంలో టపాకాలయ దుకాణాలను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇచ్చినట్లు అగ్నిమాపక స్టేషన్ ప్రధాన అధికారి రాజయ్య అన్నారు. గురువారం ఆయన సత్యవేడులో దుకాణ నిర్వహకులు తప్పనిసరిగా నియమ, నిబంధనలు పాటించాలన్నారు. అదేవిధంగా వరదయ్యపాళెం మండలం బసాండు వెనుక దుకాణాలు ఏర్పాటుకు అనుమతులిచ్చామన్నారు. దుకాణాల మధ్య తప్పనిసరిగా 10 అడుగుల దూరం ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. దీపావళి సందర్భంగా ఈ నెల10వ తేదీ నుంచి 17 వరకు వారం రోజులు పాటు టపాకాయలను విక్రయించడానికి అనుమతులు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

గూడూరు రూరల్: టపాకాయల దుకాణాదారులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ మనోజ్‌కుమార్ తెలిపారు. అక్రమ నిల్వలు, అమ్మకాలపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. నింబంధనలకు లోబడే దుకాణాలు నిర్వహించాలన్నారు.

రేణిగుంట: టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని తపస్య పాఠశాల అధినేత విక్రమ్‌శాలి తెలిపారు. గురువారం డాక్టర్ బషీర్స్ తపస్య పాఠశాల అధినేత విక్రమ్ శాలి ఆధ్వర్యంలో పట్టణంలో నో క్రాకర్స్ గో గ్రీన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.

విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోండి

ప్రజాశక్తి-వెంకటగిరి రూరల్: కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డక్కిలి ఎంపిడివో ప్రసన్న కుమారి తెలిపారు.

సిఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-ఏర్పేడు:

స్థానిక ఎంపిడివో కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే బియ్యపు మధుసుదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తిరగి జగన్‌ని సిఎం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

చిట్టమూరు: సిఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని వైసిపి నాయకులు అన్నారు. గురువారం మండలంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని అలత్తూరు సచివాలయ పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

శీకాళహస్తి: ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న సిఎం జగన్‌ని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసుదన్‌రెడ్డి ప్రజలను కోరారు.

బాలాయపల్లి: ప్రజల్లో ఉండేందుకు వైసిపి కార్యకర్తలు సిద్ధం కావాలని, వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలిపించేందుకు కృషి చేయాలని కార్తీక్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని అలిమిలి పంచాయతీలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

బాలాయపల్లి: పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న సిఎం వైఎస్‌జగన్‌ను మరో సారి గెలిపించాలని ఎంపిపి గూడూరు భాస్కర్‌రెడ్డి కోరారు. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పెళ్లకూరు: గ్రామ స్వరాజ్యం దిశగా అభివృద్ధి చేస్తున్న సిఎం జగన్‌ని మరో సారి గెలిపించాలని ఎంపిపి పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థులకు అస్వస్థత

- జ్వరం వాంతులతో ఆస్పత్రిలో చేరిక

ప్రజాశక్తి-ఓజిలి: ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలోని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరందరినీ ఓజిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గురువారం తరలించి వైద్య సేవలు అందించారు. మండలంలోని వాకాటి వారికండ్రిగ గ్రామంలో ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు మన్యశ్రీ, దేవి, జాస్మిత, రోహిత, రేష్మ, కార్తీక్, సుబ్రహ్మణ్యం, సంజన, మునిరత్నం, గోవర్ధన్, కుమారి, పద్మప్రియ, నాగమణి, కార్తీక్, మోహన్, కార్తీక్ విద్యార్థిని విద్యార్థులు తిన్న ఆహారం అరుగుదల లేక వికటించడంతో గురువారం ఉదయం వాంతులు, తీవ్రమైన కడుపునొప్పి తదితర ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా ప్రిన్సిపాల్ వీరిని దగ్గరలోని ఓజిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో సరిపడే బెడ్లు లేకపోవడంతో ఒక్కో బెడ్ మీద ఇద్దరు ముగ్గురు విద్యార్థులను వుంచి వైద్య సేవలు అందించారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరితో గత రెండు రోజుల నుండి ఇలా జరుగుతున్న పట్టించుకోకపోవడంతో గురువారం విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏకలవ్య ఆదర్శ పాఠశాలలో జరిగిన సంఘటనపై ఐడిడిఏ ఉన్నతాధికారులు పర్యవేక్షించి విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ దారం ఆదిలక్ష్మి, మానవ హక్కుల సంఘం సభ్యులు, ఇంటెలిజెన్స్ ఏ ఎస్ఐ తుహలాల్ బాబు, వైద్య సిబ్బంది ఏకలవ్య పాఠశాలలో జరిగిన సంఘటనపై ఆరా తీస్తున్నారు. ఇదే ఏకలవ్య పాఠశాలలో గతంలో భోజనశాలలో ఈగల మోతతో భోజనశాల ప్రాంతం అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజాశక్తి కథనం ద్వారా వెలుగులోకి తీసుకురావడం జరిగింది. దీంతో గతంలో విధులు నిర్వహించిన ప్రిన్సిపాల్ ను ఉన్నతాధికారులు బదిలీ చేయడం జరిగింది.

ఎన్నికల విధుల నుంచి అంగన్వాడీలను మినహాయించండి : సిఐటియు

ప్రజాశక్తి-వరదయ్యపాళెం: ఎన్నికల విధుల నుంచి అంగన్వాడీలను మినహాయించాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ అన్నారు. గురువారం డిప్యూటి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు సత్యవేడు ప్రాజెక్టు అధ్యక్షులు శాంతి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలుగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విధులు నిర్వహిస్తున్నామన్నారు. తమ కార్యక్రమాలకు సంబంధించి అనేక విధి విధానాలు అమలు చేయవలసి ఉంటుందన్నారు. పైగా విద్యార్థులకు పోషకాహారం అందించడంతోపాటు గర్భిణీలకు వైయస్సార్ పోషక ఆహారం బాలామృతం కిట్లు వంటి పంపిణీ కార్యక్రమాలు ప్రతిరోజు ఉంటాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బిఎల్ఓ విధులను నిర్వహించాలని స్థానికంగా కొంతమంది అధికారులు ఒత్తిడి చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిఎల్‌వోల విధుల నుంచి అంగన్వాడీలను మినహాయించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు సత్యవేడు ప్రాజెక్టు కార్యదర్శి నిర్మల, రుక్మిణి, ప్రమీల, దివ్య, గౌరి, సుజిత, మైమునిస తదితరులు పాల్గొన్నారు.

ఎల్లవేళలా అందుబాటులో ఉంటా: నేదురుమల్లి

ప్రజాశక్తి-వెంకటగిరిరూరల్: నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు, వెంకటగిరి సమన్వయకర్త నెదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అ న్నారు. గురువారం వెంకటగిరి పట్టనంలో గడపగడపకు మ న ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమ స్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులకు తెలియ జేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి జయప్రదం చేయండి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-వరదయ్యపాళెం: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు అన్నారు. గురువారం వరదయ్యపాళెం బస్టాండు ఆవరణలో గోడపత్రాల ఆవిష్కరణ చేశారు. సత్యవేడు నియోజకవర్గ సిపిఎం పార్టీ ఇంచార్జ్ దాసరి జనార్ధన్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం, నిత్యవసర ధరలు, పేదలకు పక్కా ఇంటి స్థలాలు మంజూరు, ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి, 200 ఉపాధిహామి పనిదినాలు కల్పన, కార్మికుల కనీస వేతన చట్టాల అమలు, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పన, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు పరిశ్రమల్లో 75శాతం స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిం చడం తదితర అంశాలపై విజయవాడలో ప్రజా రక్షణ భేరి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలి పారు. కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో హాజ రై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మెలుగు రమేష్, నాగలా పురం నాగరాజు, బాషా, విజయ్ పాల్గొన్నారు.

ఓజిలి: ప్రజారక్షణ భేరి విజయవంతం చేయాలని ఓజిలి మండలంలో సిపిఎం నాయ కులు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమం లో నాయకులు వెంకటేశ్వర్లు, గురవయ్య, కష్ణయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లాయల్ టెక్స్‌టైల్స్ కార్మికులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-నాయుడుపేట: మండలంలోని మేనకూరు ఇండస్ట్రియల్ క్లస్టర్ పరిధిలోని లాయల్ టెక్స్‌టైల్ కార్మికులకు న్యాయం చేయాలని సిఐటియు మేనకూరు క్లస్టర్ కన్వీనర్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం పరిశ్రమ వద్ద ధర్నా నిర్వహించారు. పరిశ్రమ కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. వారు అడుగుతున్న డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలన్నారు. ఏళ్లుగా గార్మెంట్ విభాగంలో పనిచేస్తున్న వాళ్లకి ఇంక్రిమెంట్లు ఇవ్వకపోవడం దారు ణమన్నారు. వెట్టి చాకిరి చేయించుకొంటూ కార్మికులను ఇబ్బందులకు గురిచే యడం సరికాదన్నారు. వెంటనే ఇంక్రిమెంట్లు పెంచి కార్మికుల న్యాయపరమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. అలాలేని పక్షంలో ప్రత్యక్షంగా పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

పాస్పోర్ట్ పోయినది

తిరుపతి జిల్లా న్యూ బాలాజీ కాలనీలో నివాసం ఉండే అంబటి విష్ణు ప్రియ, D/O అంబటి రామ్మోహన్ రెడ్డి, పాస్పోర్ట్ నెంబర్ : J1239022 తేదీ. 25-10-2023 న్యూ బాలాజీ కాలనీ ఇంటి నుంచి ఎస్వీ యూనివర్సిటీకి ఆటోలో పోతుండగా మార్గమధ్యంలో పాస్పోర్ట్‌లు దారిపోయినాయి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరు.

ఇట్లు
ఏ. రామ్మోహన్ రెడ్డి, ఫోన్ నెం : 9849045025

పాస్పోర్ట్ పోయినది

తిరుపతి జిల్లా న్యూ బాలాజీ కాలనీలో నివాసం ఉండే అంబటి లక్ష్మి W/O అంబటి రామ్మోహన్ రెడ్డి పాస్పోర్ట్ నెంబర్ : J1239005 తేదీ. 25-10-2023 న్యూ బాలాజీ కాలనీ ఇంటి నుంచి ఎస్వీ యూనివర్సిటీకి ఆటోలో పోతుండగా మార్గమధ్యంలో పాస్పోర్ట్ లు దారిపోయినాయి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరు.

ఇట్లు
ఏ.రామ్మోహన్ రెడ్డి ఫోన్ నెం : 9849045025

In The Court of The IV Additional District Judge Cum Motor Accidents Claims Tribunal: Tirupati
M.V.O.P. No.90/2023

E.Chenchaiah ..Petitioner
V/s
Syed Kaleesha and others ...Respondents

NOTICE TO RESPONDENT NO.1

R1) Syed Kaleesha S/o D.Dastagiri, D.No. 1-391-A, Indira Nagar, Veeramustipalem, Srikalahasti town and mandal, Tirupati District.

Please take notice that the petitioner has filed the above op against you and others for grant of compensation. The above case stands posted to 07.12.2023 for your appearance. You should appear on that day i.e., 07.12.2023 at 10.30 A.M. before the above said court either in person or through your counsel and file your objections, if any, If you fail to appear on the above said date, you will be set exparte and the matter will be decided in your absence.

VELLORE BHASKAR
Advocate, Tirupati. Cell: 9849577707

In The Court of The IV Additional District Judge of Tirupati
I.A.No.34/2021, A.S.No.85/2017

P.Sridevi and another ...Appellants
V/s
V.Sami Reddy (died) and another ...Respondents

IA Notice to the Respondent No.5

M.Padmaja W/o Narasimha Reddy D/o Late V.Rami Reddy R/o Panakam Village and post, Tirupati Rural Mandal, Tirupati District.

Please take IA notice that in the above petition filed by the petitioners/ appellants against you unders Order 22 Rule 2, 4(1) CPC is posted to **22.11.2023** for your appearance before the above court. If you got any objections, attend the above court on the above date at 10.30 am and file the same. Failing which the matter will be decided exparte.

Hearing Date: 22.11.2023

D.JAYACHANDRA
Advocate Tirupati.